ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
terms and conditions apply

ఆదివారం 25-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 229 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## నిజామాబాద్‌లో గంజాయి ముఠా బరితెగింపు.. మహిళా కానిస్టేబుల్‌పై ఘాతుకం




## ఆధారాలివ్వకుంటే క్రిమినల్ చర్యలు తప్పవు.. ఆర్ఎస్ ప్రవీణ్‌కు సజ్జనార్ నోటీసులు




## మేడారం జాతరకు కేంద్రం సాయం




## ఇదొక భారీ విజయం.. భారత్ పై 25 శాతం పన్ను తగ్గొచ్చు : హింటిచ్చిన అమెరికా మంత్రి




## ప్రసాదం కౌంటర్ లో ఎలుకలు.. ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్




## తండ్రి తిట్టాడని.. హాస్టల్ పై నుంచి దూకి బీటెక్ స్టూడెంట్ ఆత్మహత్య




## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఎయిరిండియాకు రూ.1100కోట్ల బీమా సొమ్ము




# ప్రత్యేక స్టార్టప్‌లకు కేంద్రంగానే ‘టీ హబ్’

## సీఎస్‌కు సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు




న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): టీ–హబ్ లక్ష్యాన్ని నీరుగార్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దేశంలోనే ఆధునాతన ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా నిలిచిన ఈ కేంద్రంలోకి అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను షిఫ్ట్ చేయబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాతో పాటు ప్రధాన పత్రికల్లో వార్తా కథనాలుగా వచ్చాయి. అందుకు సంబంధించి ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది. అయితే, ప్రజల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో తాజాగా ఆ నిర్ణయంపై సర్కారు వెనక్కి తగ్గింది. ఈ మేరకు ప్రస్తుతం అమెరికా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ రామకృష్ణా రావుకు ఫోన్ చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు. టీ–హబ్‌ను ప్రభుత్వ ఆఫీసుల కోసం వాడకూడదని ఆయన సీఎస్ రామకృష్ణా రావుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ప్రతిష్టాత్మక స్టార్టప్ ఇంక్యుబేటర్ ‘టీ–హబ్’ కేవలం న్యూ ఇన్నోవేషన్స్, ప్రత్యేక స్టార్టప్‌లకు కేంద్రంగా మాత్రమే ఉండాలని సీఎస్‌కు దిశానిర్దేశం చేశారు. టీ–హబ్ అనేది ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన స్టార్టప్ హబ్ అని, ప్రభుత్వ కార్యాలయాల తరలింపు వల్ల దాని ప్రాధాన్యత, పనితీరు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు, స్టార్టప్ నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఆ ప్రాంగణం పూర్తిగా వారి కార్యకలాపాలకే కేటాయించాలని చెప్పినట్లుగా తెలుస్తోంది.

# సింగరేణి బొగ్గు బావులపై ఏ గద్దనూ వాలనివ్వ

## డిప్యూటీ సీఎం భట్టి మాస్ వార్నింగ్




న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): సింగరేణి టెండర్లపై తాము విచారణకు సిద్ధమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సింగరేణి టెండర్లపై వస్తున్న ఆరోపణలను ఎదుర్కోవడానికి సిద్ధమని, 2014 నుంచి నిర్వహించిన టెండర్లపై విచారణ చేయిద్దామని హరీశ్ రావుకు సవాల్ విసిరారు. టెండర్లపై సమగ్ర విచారణ కావాలంటే హరీశ్ రావు తనకే నేరుగా లేఖ రాయవచ్చని ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా నుంచి రాగానే విచారణ కోరుతామని స్పష్టం చేశారు.

చేసేదంతా మీ వాళ్లే.. మాపై లేఖలా హరీశ్..!: దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లై చేసే పరిస్థితి లేదని, కానీ, 2022 నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానాన్ని మార్చారని ఆరోపించారు. సింగరేణిలో 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలో, 5 తమ ప్రభుత్వ హయాంలో జరిగాయన్నారు. సోదా కన్‌స్ట్రక్షన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ బీఆర్ఎస్ నేత కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్ రెడ్డిది అని తెలిపారు.

# పీఎఫ్, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు




పీఎఫ్, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. చనిపోయిన వ్యక్తికి సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్, ఇతర బ్యాంకు బకాయిలను పొందేందుకు నామినీలు ఇకపై కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ‘యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ పరేష్ చంద్ర మండల్‘ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. ఈ పిటిషన్ పై పూర్తి వాదనలు విన్న తర్వాత.. నామినీ వివరాలు స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు కచ్చితంగా “సక్సెషన్ సర్టిఫికెట్“ సమర్పించాలని ఒత్తిడి చేయకూడదని కోర్టు ఆదేశించింది.

నామినేషన్ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమే కుటుంబానికి ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూడటమని, కోర్టు సర్టిఫికేట్లు (వారసత్వ ధృవీకరణ పత్రం) అడగడం వల్ల ఆ ఉద్దేశమే దెబ్బతింటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే, నామినీకి డబ్బులు అందినంత మాత్రాన వారే పూర్తి యజమాని కారని, ఇతర చట్టబద్ధమైన వారసులు ఎవరైనా ఉంటే వారు తమ వాటా కోసం నామినీపై సివిల్ కోర్టులో క్లెయిమ్ చేసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ బాధ్యత కేవలం నామినీకి నిధులు విడుదల చేయడమేనని, ఆ తర్వాత వారసత్వ వివాదాలు ఉంటే అవి సివిల్ చట్టాల ప్రకారం తేల్చుకోవాలని సుప్రీంకోర్టు వివరించింది.

# మున్సి“పల్స్“పై కాంగ్రెస్ రివ్యూ

## ఇద్దరు నేతలతో ఇరకాటం




న్యూస్ డెస్క్, 23 జనవరి (ఇది కద నిజం): మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తమవుతున్నది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల గెలుపు ఊపుతో మెజార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు వ్యూహరచన చేస్తున్నది. అందులో భాగంగానే పార్టీ ముఖ్యులు, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష చేయనున్నారు. ఈ క్రమంలో 24న రామగుండం, భూపాలపల్లి, 25 లేదా 26న ఇల్లెందు, నకిరేకల్ రివ్యూ చేయనున్నట్లు పార్టీవర్గాల ద్వారా తెలిసింది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నిర్వహించే ఈ సమావేశాల్లో పార్టీ పనితీరు, విజయం కోసం తీసుకోవాల్సిన రాజకీయ వ్యూహాలు, బలమైన అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు నేతలు చెబుతున్నారు.

# పుర‘పోరు’ను లైట్ తీసుకుంటున్న మంత్రులు

## సర్కారుకు అందిన ఇంటెలిజెన్స్ రిపోర్టు!

- ☞ మున్సిపల్ ఎన్నికలపై మంత్రుల నిర్లక్ష్యం?
- ☞ ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇచ్చినా ఫీల్డ్‌లోకి దిగని సగం మంది
- ☞ హైదరాబాద్ దాటని మంత్రులపై పార్టీ వర్గాల అసంతృప్తి
- ☞ కేడర్‌తో సమన్వయానికి దూరంగా ఉన్న నేతలు
- ☞ మంత్రి పర్యటనలపై ఇంటెలిజెన్స్ నిఘా
- ☞ సమన్వయ సమావేశాలు నిర్వహించని మంత్రులకు పీసీసీ ఫోన్లు
- ☞ ఆశావహుల స్క్రూట్నీపై ఆలస్యం
- ☞ ఫిబ్రవరి 2న సీఎంపార్టీ ఇన్‌చార్జ్ కీలక రివ్యూ సమావేశం

మిగతా 2 లో

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం)

మున్సిపల్ ఎన్నికలను సగం మంది మంత్రులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. లోక్ సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించి వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటివరకు సగం మంది మంత్రులు మాత్రమే రంగంలోకి దిగారు. ఫీల్డ్‌లోకి వెళ్లి పార్టీ కేడర్‌తో సమావేశాలు నిర్వహించారు. అయితే మిగతా మంత్రులు ఫీల్డ్‌లో వెళ్లేందుకు అయిష్టంగా ఉన్నట్లు తెలుస్తున్నది.




# రైల్వే పట్టాలపై భారీ పేలుడు

## 12 అడుగుల మేర ధ్వంసమైన ట్రాక్




న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): ల్వే పట్టాలపై భారీ పేలుడు సంభవించి.. ట్రాక్ 2 అడుగుల మేర ధ్వంసమైంది. ఈ షాకింగ్ ఘటన శనివారం ఉదయం పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిరిహింద్ వద్ద అమృతసర్–ఢిల్లీ ప్రధాన రైల్వే లైన్‌పై చోటు చేసుకుంది. గణతంత్ర వేడుకలకు ముందు భారీ విద్రోహ కుట్ర వెలుగు చూడటం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. భారీ పేలుడు ధాటికి పట్టాలు సుమారు 12 అడుగుల మేర తునాతునకలయ్యాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నెక్ట్స్ కవితకు నోటీసులు?




న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. బీఆర్ఎస్ లోని అగ్రనేతలకు వరుసగా నోటీసులు ఇస్తున్న దర్యాప్తు బృందం ఈ క్రమంలో తదుపరి నోటీసులు ఎవరికి ఇవ్వబోతోందనే సస్పెన్స్ అందరిలో వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సిట్ విచారించబోతున్నట్లు తెలుస్తోంది. కవితతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్, బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ సంతోశ్ రావుకు నోటీసులు ఇచ్చేందుకు సిట్ సిద్ధమైందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా జరుగుతోంది

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
ఆదివారం 25-01-2026

## సింగరేణి బొగ్గు బావులపై ఏ గద్దనూ వాలనివ్వ.. డిప్యూటీ సీఎం భట్టి మాస్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

ఆ కంపెనీ ఎండీ ఆయన కూతురు దీప్తి రెడ్డి అని పేర్కొన్నారు. ఇందులో అంతా హరీశ్ రావు పార్టీకి చెందిన వాళ్లే ఉంటే, మాపై లేఖలు రాయడం ఏంటని భట్టి ప్రశ్నించారు.

సింగరేణి బొగ్గు బావులపై ఏ గద్దనూ వాలనివ్వను..

వాస్తవాలు తెలుసుకోకుండా అడ్డగోలుగా ఏది పడితే అది రాస్తే సాగదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు. తాను రాజకీయాల్లోకి ఆస్తులు సంపాదించుకునేందుకు రాలేదని, సమాజంలో మార్పు కోసమే వచ్చానని అన్నారు. తాను చేపట్టిన పాదయాత్ర సమయంలో కూడా సింగరేణి కోసం పోరాడానని గుర్తు చేశారు. సింగరేణిపై ఏ గద్దనూ వాలనివ్వనని.. బొగ్గు బావులు తెలంగాణకు ఎంత అవసరమో తనకు తెలుసని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

## రైల్వే పట్టాలపై భారీ పేలుడు.. 12 అడుగుల మేర ధ్వంసమైన ట్రాక్

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): ల్వే పట్టాలపై భారీ పేలుడు సంభవించి.. ట్రాక్ 2 అడుగుల మేర ధ్వంసమైంది. ఈ షాకింగ్ ఘటన శనివారం ఉదయం పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిరిహింద్ వద్ద అమృతసర్–ఢిల్లీ ప్రధాన రైల్వే లైన్‌పై చోటు చేసుకుంది. గణతంత్ర వేడుకలకు ముందు భారీ విద్రోహ కుట్ర వెలుగు చూడటం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. భారీ పేలుడు ధాటికి పట్టాలు సుమారు 12 అడుగుల మేర తునాతునకలయ్యాయి. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న ఒక సరుకు రవాణా రైలు ఇంజన్ ఈ పేలుడు దాటికి దెబ్బతినగా, లోకో పైలట్ తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తీవ్రత ఎంతలా ఉందంటే, కిలోమీటర్ల దూరం వరకు ఆ శబ్దం వినిపించడంతో స్థానికులను భయాందోళనకు గురి చేసింది.

కాగా ఈ పేలుడు సమాచారం అందుకున్న వెంటనే.. ఘటనా స్థలానికి చేరుకున్న ఫోరెన్సిక్ బృందాలు అక్కడ హై-గ్రేడ్ పేలుడు పదార్థాలు వాడినట్లు ప్రాథమికంగా గుర్తించాయి. రిపబ్లిక్ డే సమీపిస్తున్న తరుణంలో, రైళ్లను లక్ష్యంగా చేసుకుని భారీ ప్రాణనష్టం కలిగించేందుకే ఉగ్రవాదులు, విద్రోహ శక్తులు ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. పంజాబ్ పోలీసులు, రైల్వే రక్షణ దళం ఉమ్మడిగా దర్యాప్తు చేపట్టి, సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించాయి. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా రైల్వే భద్రతను అధికారులు మరోసారి కట్టుదిట్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నెక్ట్స్ కవితకు నోటీసులు?

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. బీఆర్ఎస్ లోని అగ్రనేతలకు వరుసగా నోటీసులు ఇస్తున్న దర్యాప్తు బృందం ఈ క్రమంలో తదుపరి నోటీసులు ఎవరికి ఇవ్వబోతోందనే సస్పెన్స్ అందరిలో వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సిట్ విచారించబోతున్నట్లు తెలుస్తోంది. కవితతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్, బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ సంతోశ్ రావుకు నోటీసులు ఇచ్చేందుకు సిట్ సిద్ధమైందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా జరుగుతోంది. అతి త్వరలోనే వీరికి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఆఖర్లో కేసీఆర్!

సుదీర్ఘంగా కొనసాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో తాజాగా ఊహించని మలుపులు నమోదు అవుతున్నాయి. హరీశ్ రావు, కేటీఆర్‌ను బ్యాక్ టు బ్యాక్ ప్రశ్నించి వారి స్టేట్ మెంట్ రికార్డు చేసుకుంది. తాజాగా కవిత నుంచి స్టేట్ మెంట్ తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తన భర్త ఫోన్లను ట్యాప్ చేశారని కవిత గతంలో అనేక సందర్భాల్లో ఆరోపణలు చేశారు. అయితే ఈ కేసులో వరుసగా కేసీఆర్ కుటుంబ సభ్యులకు సిట్ నోటీసులు ఇస్తున్న నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన కేసీఆర్ కుటుంబ సభ్యులనంతా ప్రశ్నించాక ఆఖర్లో కేసీఆర్ ను విచారణకు పిలిచే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

## ప్రత్యేక స్టార్టప్‌లకు కేంద్రంగానే 'టీ హబ్'.. సీఎస్‌కు సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): టీ–హబ్ లక్ష్యాన్ని నీరుగార్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దేశంలోనే ఆధునాతన ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా నిలిచిన ఈ కేంద్రంలోకి అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను షిఫ్ట్ చేయబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాతో పాటు ప్రధాన పత్రికల్లో వార్తా కథనాలుగా వచ్చాయి. అందుకు సంబంధించి ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది. అయితే, ప్రజల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో తాజాగా ఆ నిర్ణయంపై సర్కారు వెనక్కి తగ్గింది. ఈ మేరకు ప్రస్తుతం అమెరికా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ రామకృష్ణా రావుకు ఫోన్ చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు. టీ–హబ్‌ను ప్రభుత్వ ఆఫీసుల కోసం వాడకూడదని ఆయన సీఎస్ రామకృష్ణా రావుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణ ప్రతిష్టాత్మక స్టార్టప్ ఇంక్యుబేటర్ 'టీ–హబ్' కేవలం న్యూ ఇన్నోవేషన్స్, ప్రత్యేక స్టార్టప్‌లకు కేంద్రంగా మాత్రమే ఉండాలని సీఎస్‌కు దిశానిర్దేశం చేశారు. టీ–హబ్ అనేది ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన స్టార్టప్ హబ్ అని, ప్రభుత్వ కార్యాలయాల తరలింపు వల్ల దాని ప్రాధాన్యత, పనితీరు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు, స్టార్టప్ నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఆ ప్రాంగణం పూర్తిగా వారి కార్యకలాపాలకే కేటాయించాలని చెప్పినట్లుగా తెలుస్తోంది.

మరోవైపు రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.1000 కోట్ల స్టార్టప్ ఫండ్‌ను ప్రకటించింది. 2034 నాటికి హైదరాబాద్ నుంచి కనీసం 100 యూనికార్న్ కంపెనీలు రావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోంది.

## నిజామాబాద్‌లో గంజాయి ముఠా బరితెగింపు.. మహిళా కానిస్టేబుల్‌పై ఘాతుకం

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): నిజామాబాద్ జిల్లాలో గంజాయి ముఠా సభ్యులు రెచ్చిపోయారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న నిందితులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళా కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టి హతమార్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా కలకలం సృష్టించింది. నిర్మల్ జిల్లాకు చెందిన ఒక ముఠా కారులో భారీగా గంజాయిని తరలిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీంతో పోలీసులు నిజామాబాద్ శివారులోని మాధవనగర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి 8 గంటల నిఘా పెట్టారు. పక్కా సమాచారం ప్రకారం అనుమానాస్పదంగా వస్తున్న కారును గుర్తించి, వారిని అడ్డుకునేందుకు మహిళా ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ముందుకు వెళ్లారు.

మహిళా కానిస్టేబుల్‌పై ఘాతుకం..

పోలీసులను చూసి భయపడిన నిందితులు తప్పించుకోవాలనే ఉద్దేశంతో కారును వేగంగా ముందుకు అలానే పోనిచ్చారు. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న సౌమ్యను కారుతో బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో ఉన్న ఆమెను తోటి సిబ్బంది వెంటనే నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. కానిస్టేబుల్‌ను ఢీకొట్టిన తర్వాత పారిపోయేందుకు ప్రయత్నించిన ఇద్దరు ముఠా సభ్యులు మహమ్మద్ సొఫియొద్దీన్, సయ్యద్ షోయల్ పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా అందులో భారీగా గంజాయి లభ్యమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల వెనుక ఉన్న ఇతర నెట్‌వర్క్ గురించి ఆరా తీస్తున్నారు.

## పుర'పోరు'ను లైట్ తీసుకుంటున్న మంత్రులు.. సర్కారుకు అందిన ఇంటెలిజెన్స్ రిపోర్టు!

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ దాటని మంత్రులు!

మేడారంలో ఈనెల 18న కేబినెట్ మీటింగ్ జరిగింది. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి లోక్ సభ నియోజకవర్గాల వారీగా మంత్రులను ఇన్ చార్జిలుగా నియమించారు. ఎలక్షన్ షెడ్యూల్ వచ్చేలోపు క్షేత్ర స్థాయిలో పర్యటించి పార్టీ పరిస్థితులపై రిపోర్ట్ ఇవ్వాలని టార్గెట్ పెట్టారు. మంత్రులు ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని లీడర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి, పార్టీ పరిస్థితులు, పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ఆశావహుల జాబితాను పీసీసీకు అందించాల్సి ఉన్నది. కానీ సగం మంది మంత్రులు ఇప్పటివరకు తమకు అప్పగించిన నియోజకవర్గాల్లో పర్యటించలేదనే విమర్శలు ఉన్నాయి. ఎన్నికల బాధ్యతలు తీసుకునేందుకు కొందరు మంత్రులు అయిష్టంగా ఉన్నారని, అందుకే తమకు అప్పగించిన ఏరియాల్లో పర్యటించడం లేదని చర్చ జరుగుతున్నది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించని మంత్రులు.. కింది స్థాయి లీడర్లకు ఎలాంటి సంకేతాలు పంపిస్తున్నారని పీసీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఇతర పనులతో బిజీగా ఉంటూ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు టైం కుదరపోతే ఇబ్బంది లేదు కానీ.. కొందరు మంత్రులు మాత్రం హైదరాబాద్ లో ఉంటూ కాలయాపన చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

మంత్రుల పర్యటనపై ఆరా..

ఇప్పటివరకు ఏ మంత్రి ఎక్కడ పర్యటించారు? ఎక్కడ సమన్వయం సమావేశం నిర్వహించారు? ఎందరి అభిప్రాయాలు తీసుకున్నారు? అనే కోణంలో నిఘా వర్గాలు సమాచారం సేకరిస్తున్నాయి. శుక్రవారం వరకు కేవలం సగం మంది మంత్రులు మాత్రమే తమకు అప్పగించిన పార్లమెంట్ నియోజకవర్గాల్లోని లీడర్లతో సమావేశం నిర్వహించినట్లు ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు తెలిసింది. ఇంతవరకు సమన్వయ సమావేశం నిర్వహించని మంత్రులకు పీసీసీ వర్గాలు ఫోన్ చేసి 'షెడ్యూలు వచ్చేలోపు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావహుల జాబితా స్క్రూట్నీ చేయాలి. త్వరగా మీటింగ్ పెట్టి రిపోర్టు ఇవ్వండి'అని రిక్వెస్టు చేస్తున్నట్లు సమాచారం.

2న సీఎం, మీనాక్షి నటరాజన్ రివ్యూ..?

విదేశీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి ఒకటో తేదీన హైదరాబాద్ చేరుకోనున్నారు. రెండో తేదీన పార్టీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ తో కలిసి మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. ఆ మీటింగులోనే పార్టీ విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఇన్ చార్జి మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఫిబ్రవరి మూడు నుంచి వరుసగా ఆరు రోజుల పాటు సీఎం ఎన్నికల ప్రచారం కోసం జిల్లాల్లో పర్యటించేందుకు షెడ్యూలు తయారు చేసుకున్నారు.

## ఆధారాలివ్వకుంటే క్రిమినల్ చర్యలు తప్పవు.. ఆర్ఎస్ పవీణ్‌కు సజ్జనార్ నోటీసులు

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు సిట్ అధికారి, సీపీ సజ్జనార్ నోటీసులు పంపించారు. నాపై ఏడు కేసులు ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలి. రెండ్రోజుల్లో ఆధారాలు ఇవ్వకపోతే క్రిమినల్ చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ ఏమన్నారంటే..?

కాగా, శుక్రవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఒక పోలీస్ అధికారిగా ఫోన్ ట్యాపింగ్ విషయం తనకు తెలుసని.. అత్యంత గోప్యంగా ఉంచాల్సిన ఈ అంశాన్ని.. రేవంత్‌రెడ్డి బజారున పడేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించేందుకు అక్రమ సిట్‌ను ఏర్పాటు చేశారన్నారు. సజ్జనార్ సిట్ అధికారిగా ఉన్నారని.. ఆయనపై ఏడు కేసులు ఉన్నాయని.. ఆయన సిట్ చీఫ్‌గా ఉండడం ఏందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ను విచారించే నైతిక హక్కు సజ్జనార్, శివధర్‌రెడ్డి ఇద్దరికీ లేదని ప్రవీణ్ కుమార్ అన్నారు. దీంతో తాజాగా స్పందించిన సజ్జనార్ తనపై ఉన్న ఏడు కేసుల వివరాలు ఇవ్వాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

## మేడారం జాతరకు కేంద్రం సాయం

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): మేడారం మహా జాతర కు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.3.70 కోట్ల నిధులు కేటాయిస్తూ శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఇదొక భారీ విజయం.. భారత్ పై 25 శాతం పన్ను తగ్గొచ్చు : హింటిచ్చిన అమెరికా మంత్రి

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్ పై అమెరికా అదనపు పన్ను విధించిన విషయం తెలిసిందే. ఈ పన్ను నుంచి త్వరలోనే భారత్ కు ఉపశమనం కలిగే అవకాశం ఉన్నట్లుగా అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హింటిచ్చారు. ప్రస్తుతం భారత్ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. గతంలో రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడంతో అదనంగా 25 శాతం టారిఫ్ విధించడంతో.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై 50 శాతం పన్నులు అమలవుతున్నాయి. ఇప్పుడు చమురు కొనుగోళ్లు తగ్గించుకోవడంతో.. త్వరలోనే 25 శాతం పన్నులు తగ్గించే ఛాన్స్ ఉన్నట్లు స్కాట్ అభిప్రాయపడ్డారు. ఇదొక భారీ విజయమని పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న దేశాలపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో భారత్‌పై మొత్తం 50 శాతం వరకు టారిఫ్‌లు ఇప్పటికీ అమల్లో ఉన్నాయి. 2025 ఆగస్టులో ట్రంప్ భారత దిగుమతులపై టారిఫ్‌లను రెట్టింపు చేసి 50 శాతానికి పెంచారు.

## ప్రసాదం కౌంటర్ లో ఎలుకలు.. ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): అన్నవరం ప్రసాదం మరోసారి వివాదానికి కేంద్ర బిందువైంది. ప్రసాదంలో నత్త వచ్చిందంటూ ఇటీవల ఓ జంట హడావిడి చేశారు. వీడియోను తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దాంతో అన్నవరం ప్రసాదం అపవిత్రమైందంటూ నెటిజన్లు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేయగా.. దేవాలయ అధికారులు స్పందించి వివరణ ఇచ్చారు. ప్రసాదం చాలా పరిశుద్ధమైన విధానంలో చేస్తారని, అందులో నత్త వచ్చే అవకాశమే లేదని స్పష్టం చేశారు. సదరు జంట కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని కూడా అన్నారు. దేవాలయ పేరు ప్రతిష్టాలను దెబ్బతీసేందుకు కుట్రపూరితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆ ఘటనపై పోలీసులకు కూడా అధికారులు ఫిర్యాదు చేయగా జంటపై కేసు నమోదైంది. ఇప్పుడు ఈ ఘటనను మరవక ముందే ప్రసాదానికి సంబంధించిన మరో వివాదం తలెత్తింది.

అన్నవరం హైవేపై ఉన్న ప్రసాదం కౌంటర్ లో ఎలుకలు చక్కర్లు కొడుతూ కనిపించాయి. ప్రసాదం బుట్టలో దుంకుతూ, పరుగులు పెడుగూ ఎలుకలు హడావిడి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విశాఖకు చెందిన ఓ భక్తులు వీడియోను పోస్టు చేయడంతో అన్నవరం ప్రసాదం మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఈ విషయమై అక్కడ సిబ్బంది భక్తులు ప్రశ్నించగా.. కొనుక్కుంటే కొనుక్కోండి లేదంటే వెళ్లిపోండంటూ దురుసుగా సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రసాదం కౌంటర్ ఎలుకల హల్ చల్ విషయం కాస్త అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో అధికారులు చాలా సీరియస్ అయ్యారు. ఘటనపై విచారణ జరిపించారు. ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ దేవస్థానం ఈఓ ఉత్తర్వులను జారీ చేశారు.

## తండ్రి తిట్టాడని.. హాస్టల్ పై నుంచి దూకి బీటెక్ స్టూడెంట్ ఆత్మహత్య

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): అతను చేసిన పనికి తండ్రి తీవ్రంగా తిట్టడంతో మనస్తాపం చెందిన బీటెక్ సెకండియర్ స్టూడెంట్.. హాస్టల్ భవనం నాల్గవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన గ్రేటర్ నోయిడాలోని నాలెడ్జ్ పార్క్ ఏరియాలో జరిగింది. శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. పోలీసులు మృతుడిని ఝాన్సీ జిల్లావాసి అయిన ఉదిత్ సోని (24)గా గుర్తించారు. ఉదిత్ హాస్టల్ పైనుంచి దూకడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. వెంటనే సిబ్బంది ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మరణించినట్లు వైద్యులు వెల్లడించారు.

గ్రేటర్ నోయిడా అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం (జనవరి 23) రాత్రి ఉదిత్ సోని, అతని స్నేహితులైన చేతన్, కుల్ దీప్ లతో కలిసి మద్యం సేవించాడు. అనంతరం నాలెడ్జ్ పార్క్ –3లో ఉన్న తన హాస్టల్ కు వెళ్లాడు. ఉదిత్ మద్యం సేవించినట్లు గమనించిన హాస్టల్ యాజమాన్యం.. అతన్ని మందలించంది. ఆపై ఉదిత్ వీడియోను రికార్డ్ చేసి తండ్రి విజయ్ సోనికి పంపింది. దీంతో విజయ్ కోపంగా ఉదిత్ కు ఫోన్ చేసి తిట్టారు. ఇలా చేస్తే హాస్టల్ నుంచి ఇంటికి తీసుకెళ్లిపోతానని హెచ్చరించారు. తండ్రి తిట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఉదిత్.. హాస్టల్ పైనుంచి దూకి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపి.. కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ ఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఎయిరిండియాకు రూ.1100కోట్ల బీమా సొమ్ము

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): అహ్మదాబాద్‌లో గతేడాది జూన్ 12న జరిగిన డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదానికి సంబంధించిన బీమా క్లెయిమ్‌లలో భాగంగా గ్లోబల్ రీఇన్సూరెన్స్ సంస్థలు, భారతీయ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఎయిర్ ఇండియాకు ఇప్పటివరకు సుమారు 125 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.1,125 కోట్లు) చెల్లించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం విమానం (హల్) ఇంజిన్ల నష్టానికి సంబంధించిన బీమా క్లెయిమ్‌గా చెల్లించబడినట్లు బీమా వర్గాలు వెల్లడించాయి. అలాగే ప్రమాదంలో మృతి చెందిన ప్రయాణికుల కుటుంబాలకు పరిహారంగా 25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.225 కోట్లు) విడుదల చేసే ప్రక్రియను కూడా పూర్తిచేశారు. అయితే బాధిత కుటుంబాలకు పరిహారం అందింకే ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని, పూర్తి స్థాయిలో ప్రాసెస్ పూర్తయిన తర్వాత ఈ మొత్తం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. ఇంతకుముందు భారతీయ రీఇన్సూరర్ జీఐసీ రీ తెలిపిన ప్రకారం, ఈ ప్రమాదానికి సంబంధించిన ఎయిర్ ఇండియా మొత్తం క్లెయిమ్ విలువ సుమారు 475 మిలియన్ డాలర్లకు (రూ.4,275 కోట్లు) చేరే అవకాశముంది. ఇందులో 260 మంది మృతి చెందిన ఘటనకు సంబంధించి బాధ్యత పరిహారంగా మాత్రమే 350 మిలియన్ డాలర్లు ఉండనున్నాయి. అహ్మదాబాద్ నుంచి లండన్ గాట్విక్‌కు వెళ్లాల్సిన ఏఐ–171 విమానం (బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్) అహ్మదాబాద్ సమీపంలో కూలి 260 మంది మృతి చెందారు. విమానం పూర్తిగా ధ్వంసమైంది. ప్రాథమికంగా చెల్లించిన 125 మిలియన్ డాలర్లలో 80 మిలియన్ డాలర్లు విమానం హల్ నష్టానికి, మరో 25 మిలియన్ డాలర్లు రెండు ఇంజిన్లకు సంబంధించినవి. ఈ డీల్‌లో భాగస్వామ్యమైన ఒక రీఇన్సూరర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రమాదానికి ముందు విమానానికి ఇంజిన్ మెయింటెనెన్స్ జరిగిందని, తాత్కాలికంగా కొత్త ఇంజిన్ అమర్చారని చెప్పారు. పాత ఇంజిన్ ఇప్పుడు బీమా సంస్థల స్వాధీనంలోకి వచ్చిందని, దానిని అమ్మి కొంత మొత్తాన్ని తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. హల్, ఇంజిన్లకు సంబంధించిన క్లెయిమ్‌లు ఇప్పటికే సెటిల్ అయ్యాయని, ప్రయాణికుల పరిహార క్లెయిమ్‌లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై స్పష్టత కోరుతూ ఎయిర్ ఇండియాకు ఒక నేషనల్ మీడియా సంస్థ ఈమెయిల్ పంపగా.. దానిపై స్పందన లేదని పేర్కొంది. ఈ ప్రమాదానికి సంబంధించిన ఎయిర్ ఇండియా బీమా క్లెయిమ్ విమాన బీమా చరిత్రలోనే అతిపెద్ద క్లెయిమ్‌లలో ఒకటిగా మారింది. ఏప్రిల్ 1 నుంచి ఎయిర్ ఇండియా తన 20 బిలియన్ డాలర్ల హల్ బీమా పాలసీ, 1.5 బిలియన్ డాలర్ల లయబిలిటీ పాలసీని అమెరికాకు చెందిన ఏఐజి నేతృత్వంలో పునరుద్ధరించింది. ఈ పాలసీలో దాదాపు 95 శాతం వరకు రీఇన్సూరెన్స్ చేయబడింది. ప్రాథమిక బీమా సంస్థల్లో టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ 40 శాతం వాటాతో ముందుండగా, న్యూ ఇండియా అష్యూరెన్స్ తదితర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కూడా భాగస్వాములయ్యాయి. అయితే రీఇన్సూరెన్స్ ఎక్కువగా ఉండటంతో ప్రాథమిక సంస్థలపై భారం తక్కువగా ఉంటుందని వర్గాలు చెబుతున్నాయి.

## రాక్షస తండ్రి.. హోమ్ వర్క్ సరిగ్గా రాయలేదని కూతురిపై దారుణం

న్యూస్ డెస్క్, 24 జనవరి (ఇది కద నిజం): కూతురు హోమ్ వర్క్ సరిగ్గా చేయలేదని తీవ్రంగా కొట్టి చంపాడు ఓ రాక్షస తండ్రి. కంటికి రెప్పలా, ఆమెకు తోడుగా నిలబడాల్సిన తండ్రే కాలయముడయ్యాడు. ఈ విషాద ఘటన ఉత్తరప్రదేశ్ లోని ఫరీదాబాద్ లో జరిగింది. తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోన్ భద్ర జిల్లాలోని ఖేరాటియా గ్రామానికి చెందిన జైస్వాల్.. తన కుటుంబంతో ఫరీదాబాద్ లోని అద్దె ఇంటిలో ఉంటున్నాడు. జైస్వాల్, అతని భార్య ఇద్దరూ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. తల్లికి పగలు డ్యూటీ, తండ్రికి నైట్ డ్యూటీ. దీంతో పిల్లల్ని జైస్వాలే చూసుకునేవాడు.

తన నాలుగేళ్ల కుమార్తెతో స్కూల్ నుంచి వచ్చాక హోమ్ వర్క్ చేయించేవాడు. ఈ క్రమంలో జనవరి 21న జైస్వాల్ తన కూతుర్ని 1 నుంచి 50 వరకూ అంకెలు రాయమని చెప్పాడు. వాటిని క్రమంలో రాయలేకపోవడంతో ఆమెపై కోపడ్డాడు. తీవ్రంగా కొట్టడంతో స్పృహ కోల్పోయింది. సాయంత్రం డ్యూటీ నుంచి ఇంటికొచ్చిన తల్లి.. కూతురు ఉలుకు పలుకు లేకుండా పడి ఉండటంతో కంగారుపడింది. ఎంత లేపినా లేవకపోవడంతో చనిపోయిందని గ్రహించింది. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చింది. వారింటికి చేరుకున్న పోలీసులు చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. పోస్టుమార్టం పూర్తయ్యాక చిన్నారి మృతదేహాన్ని ఆ కుటుంబానికి అప్పగించినట్లు పోలీసులు వెల్లడించారు. తండ్రిపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు.



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం


## ధర్మం కోసం ఒక్కటైన కుత్బుల్లాపూర్!




ఇది కద నిజం: బాలాపూర్‌లో నిర్వహించిన ధర్మ రక్షణ సభకు కుత్బుల్లాపూర్ డివిజన్ నుండి హిందూ బంధువులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. హిందూ ఐక్యతను చాటుతూ, ఉత్సాహభరిత నినాదాలతో కుత్బుల్లాపూర్ నుంచి బాలాపూర్ దిశగా సాగిన ఈ ప్రయాణం శాంతియుతంగా, అదే సమయంలో అత్యంత గంభీరంగా సాగింది. ధర్మ పరిరక్షణ కోసం హిందూ సమాజం అంతా ఏకతాటిపై నిలబడి ఉందనే గట్టి సందేశాన్ని ఈ సందర్భంగా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తి, శక్తి, మరియు ఐక్యత ఉట్టిపడేలా హిందూ బంధువులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు ఆకుల సతీష్, మాదవులు, వరాల మహేష్, నల్ల జై శంకర్ గౌడ్, కంది శ్రీరాములు, రమేష్ వేముల, పులి బలరాం, మనీష్, శ్యామ్ రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొని, సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. హిందూ సమాజం యొక్క ఐక్యతే ధర్మ రక్షణకు అసలైన మూలస్తంభమని, భవిష్యత్తులో ధర్మ పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత ఉధృతంగా, బలంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు.

## పులుమామిడిలో రూ. 20 లక్షల వ్యయంతో
## సిసి రోడ్డు పనులు ప్రారంభం



ఇది కద నిజం, పులుమామిడి: నవాబుపేట్ మండలం పరిధిలోని పులుమామిడి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ డి. నర్సింహులు, ఉపసర్పంచ్ బి. నాగిరెడ్డి శనివారం కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే తన ఏకైక లక్ష్యమని, పులుమామిడి గ్రామాన్ని మండలంలోనే నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఎస్సీ కాలనీలో ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. తమ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నితిన్ కుమార్, నవాబుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, వార్డు సభ్యులు ఆర్. రవీందర్ రెడ్డి, ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భువనగిరి స్వర్ణగిరి క్షేత్రంలో
## రథసప్తమి మహోత్సవం




ఇది కద నిజం: యాదాద్రి తిరుమలగా భక్తుల నీరాజనాలు అందుకుంటున్న భువనగిరి మానేపల్లి హిల్స్ లోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి మహోత్సవానికి రంగం సిద్ధమైంది. లోక కల్యాణార్థం, భక్తుల ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం ఈ నెల 25వ తేదీ ఆదివారం నాడు క్షేత్రంలో రథసప్తమి వేడుకలను శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీ స్వామివారి అనుగ్రహంతో నిర్వహించబడే ఈ ఉత్సవంలో భాగంగా ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లనుంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారు ఒకేరోజు ఏడు విశిష్ట వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 06:00 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై, వరుసగా చిన్న శేష వాహనం, గజవాహనం, హనుమంత వాహనం, కల్పవృక్ష వాహనం, మరియు చంద్రప్రభ వాహనాలపై స్వామివారు వేంచేస్తారు. సాయంత్రం 06:30 గంటలకు విశేషమైన గరుడ వాహన సేవ, అనంతరం రాత్రి 08:00 గంటలకు అట్టహాసంగా రథోత్సవం నిర్వహించబడుతుంది. ఈ పవిత్ర దినాన స్వామివారి దివ్య దర్శనం సర్వ పాప విమోచన కలిగిస్తుందని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సకల శుభాలను పొందాలని దేవస్థానం ధర్మకర్తలు కోరారు. ఉత్సవాల్లో పాల్గొనదలచిన భక్తులు ఆన్‌లైన్ ద్వారా లేదా దేవస్థానం కార్యాలయంలో సేవలను బుక్ చేసుకోవచ్చని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# బాలాపూర్ సాక్షిగా
# ధర్మరక్షణ సభ చారిత్రాత్మక తీర్మానం

● చొరబాటుదారుల బహిష్కరణే లక్ష్యం!





ఇది కద నిజం: భాగ్యనగరంలో నివసిస్తున్న అక్రమ బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను గుర్తించి, వారిని అరెస్టు చేసి, ప్రత్యేక జాయింట్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వారిని బహిష్కరించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకోవాలని ధర్మరక్షణ సభ డిమాండ్ చేస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలు (IB, NIA), రాష్ట్ర పోలీసు శాఖ (స్పెషల్ బ్రాంచ్) మరియు సంబంధిత ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఈ స్పెషల్ జాయింట్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని మేము అభ్యర్థిస్తున్నాము. ఇతర దేశాలలో అమలు చేయబడిన కఠినమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (SOPలు) ఇక్కడ కూడా వర్తింపజేయాలని మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (AI) ఉపయోగించి అక్రమ చొరబాటుదారుల కోసం వేగవంతమైన గుర్తింపు ప్రక్రియను అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

భారత చట్టాల ప్రకారం అక్రమంగా ఇక్కడ నివసిస్తున్న బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లింలందరినీ చొరబాటుదారులుగా పరిగణించాలని, వారికి ఆశ్రయం కల్పించేవారిని లేదా వారికి నకిలీ పత్రాలు సృష్టించేవారిని ఖూ్రాూ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ధర్మరక్షణ సభ డిమాండ్ చేస్తోంది. నిజాం కాసిం రజ్వీ రజాకార్ల భావజాలం ఈ చొరబాటుదారులకు సహాయం చేస్తూ భాగ్యనగర భద్రతను ప్రమాదంలోకి నెడుతోంది. బుజ్జగింపులు మరియు ఓటు బ్యాంకు రాజకీయాలు జాతీయ భద్రతను విస్మరిస్తున్నాయి. భాగ్యనగరంలోని ఐ=ఐూ వంటి రక్షణ సంస్థల చుట్టూ అక్రమ రోహింగ్యా ముస్లిం కాలనీలు పుట్టుకొచ్చాయి. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 6,993 మంది చొరబాటుదారులు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ముందు అంగీకరించడం సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. భాగ్యనగరంలోకి ప్రవేశించిన లక్షలాది మంది చొరబాటుదారులను అరెస్టు చేసి బహిష్కరించడంలో ఇక ఆలస్యం చేయకూడదని మేము డిమాండ్ చేస్తున్నాము.



బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లిం చొరబాటుదారుల కారణంగా స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చొరబాటుదారులు నిర్వహిస్తున్న వివిధ రకాల "జిహాద్" – ఫుడ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, లవ్ జిహాద్, ఎకనామిక్ జిహాద్, కల్చరల్ జిహాద్, ఓటు జిహాద్, డ్రగ్ జిహాద్, జనాభా జిహాద్ మరియు నిర్దిష్ట వృత్తులు మరియు జీవనోపాధిని లక్ష్యంగా చేసుకుని – ప్రతి వ్యక్తిని మరియు ప్రతి కుటుంబాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తున్నాయి మరియు భాగ్యనగర భవిష్యత్తును సవాలు చేస్తున్నాయి. చొరబాటుదారుల వల్ల ఎదుర్కొంటున్న సమస్యల గురించి విస్తృత అవగాహన కల్పించడంలో ధర్మరక్షణ సభ విజయవంతమైంది. దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళిక ద్వారా బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను సామాజికంగా మరియు ఆర్థికంగా బహిష్కరించడానికి ప్రజా చైతన్యంతో నిండిన ప్రజాస్వామ్య ఉద్యమం ఈరోజు బాలాపూర్ నుండి ప్రారంభమవుతుంది. దేశ ప్రయోజనాల కోసం మరియు భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం గణేష్ సేన నాయకత్వంలో ప్రారంభించబడిన ఈ ఉద్యమంలో చేరాలని ధర్మరక్షణ సభ తీర్మానం అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఆధ్యాత్మిక మరియు మత సంస్థలు, మహిళా సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు మరియు సామాజిక సంస్థలతో పాటు అన్ని జాతీయవాదులకు పిలుపునిచ్చింది మరియు ఆహ్వానిస్తుంది. గణపతి మండపాల చుట్టూ కేంద్రీకృతమై, మన దేశం (స్వదేశం), మన ధర్మం (స్వధర్మం) మరియు మన సంస్కృతి (స్వసంస్కృతి) రక్షణ కోసం ప్రతి వీధిలో 'ధర్మ యోధులుగా' ముందుకు సాగండి.

# పార్టీ సీనియర్ నాయకుడి కుటుంబానికి
# అండగా నిలిచిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



ఇది కద నిజం: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుండి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి పార్టీ నాయకుల ద్వారా కేసీఆర్ తెలుసుకున్నారు. ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. మంచిగా చదువుకోవాలని, కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు.

# యువతకు వ్యాయామం అవసరం
## : పద్మారావు గౌడ్

ఇది కద నిజం,సికింద్రాబాద్ : యువత శారీరక, మానసిక వికాసాన్ని కలిగి ఉండాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. నామాలగుండు ప్రాంతంలో కొత్తగా నెలకొల్పిన 'జే. ఎన్. ఫిట్ అండ్ జిమ్ ' ను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధునాతన జిమ్ లకు సికింద్రాబాద్ కేంద్రంగా మారుతోందని అన్నారు. నిర్వాహకుడు శ్రీకాంత్, యువ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సమ్మక్క కు ప్రత్యేక పూజలు చిలకలగూడ లో బీ. ఆర్. ఎస్. నేత సతీష్ తదితరులు నిర్వహించిన సమ్మక్క పూజకు సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నేత రామేశ్వర గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో బీ. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రాల మంజూరు

లాలాపేట వినోభనగర్ ప్రాంతానికి చెందిన వేముల రాజేశ్వరి అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సకు రూ. లక్షన్నర మేరకు నిధులను సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ మంజూరు చేయించి శనివారం మోండా మార్కెట్ లోని తన నివాసంలో ఎల్. ఓ. సి. పత్రాలను రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందించారు.



# పాతగుట్ట లక్ష్మినరసింహస్వామి ఆలయంలో వైభవంగా ప్రారంభమైన ‘అధ్యయనోత్సవాలు’



ఇది కద నిజం,యాదగిరిగుట్ట (పాతగుట్ట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం (పాతగుట్ట)లో అధ్యయనోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర మాఘ శుద్ధ షష్టి శనివారం (24-01-2026) నుండి మాఘ శుద్ధ నవమి మంగళవారం (27-01-2026) వరకు నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆలయంలో శ్రీ పాంచరాత్రాగమ రీత్యా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యయనోత్సవాల తొలిరోజైన శనివారం ఉదయం శ్రీ స్వామివారికి నిత్యారాధనల అనంతరం విశేషంగా ‘తిరుమంజన మహోత్సవం‘ నిర్వహించారు. ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు మరియు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మూలవరులకు ఆగమ శాస్త్రానుసారంగా అభిషేకం గావించారు. దివ్య దేశిక వైభవ ప్రకాశిక ప్రకారం, భగవానుడికి అత్యంత ప్రీతికరమైన ఈ తిరుమంజన వేడుకను భగవత్ రామానుజుల వారు భక్త పరాయణతకు, ఆర్తత్రాణ రక్షణకు నిదర్శనంగా ప్రస్తుతించారు. సాయంత్రం వేళ నిత్యా ఆరాధనల అనంతరం ‘తొళక్కము‘తో ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించి, పారాయణీకులు దివ్య ప్రబంధ సేవా కాలమును అత్యంత భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. శ్రీ స్వామివారి గుణగానాన్ని కీర్తిస్తూ సాగిన ఈ వేడుకను చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త శ్రీ బి. నరసింహమూర్తి గారు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ (డిప్యూటీ కమిషనర్ ఎండోమెంట్స్, హైదరాబాద్) శ్రీ కె. వినోద్ రెడ్డి గారు, ఉపకార్యనిర్వాహణాధికారి, సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు మరియు ఆలయ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# ఎక్సైజ్ సిబ్బందిని కారుతో ఢీకొట్టిన స్మగ్లర్లు

## మహిళ సిబ్బందికి తీవ్ర గాయాలు



నిజామాబాద్ (ఇది కద నిజం):గంజాయి రవాణా చేస్తున్న స్మగ్లర్లు తమను పట్టుకునేందుకు వచ్చిన ఎక్సైజ్ సిబ్బందిని కారుతో ఢీకొట్టి పారిపోయేందుకు యత్నించిన ఘటన నిజామాబాద్ జిల్లా లో చోటుచేసుకున్నది. నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మ ల్ కు చెందిన గంజాయి స్మగ్లర్లు నిజామాబాద్ కు గంజాయి సరఫరా చేసేందుకు కారులో వస్తున్నారు. విషయం తెలిసిన నిజామాబాద్ ఎక్సైజ్ అధికారులు వారిని పట్టుకునేందుకు నిజామా బాద్ ఎన్వైచ్వై స్వప్న ఆధ్వర్యంలో మాధవనగర్ వద్ద రూట్వాచ్ నిర్వహించారు. గంజా యితో వస్తున్న టీఎస్ 24 ఎఫ్ 4892 నెంబరు గల కారును ఆపేందుకు ప్రయత్నించారు. వారి నుంచి తప్పించుకునేందుకు స్మగ్లర్లు కారును ఎక్సైజ్ టీమ్ మీదకు తీసుకెళ్లారు. సీఐ స్వప్నతో పాటు పలువురు తప్పించుకున్నా.. కానిస్టేబుల్ జి. సౌమ్యను కారుతో ఢీకొట్టారు. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వారు వేగంగా వెళ్లగా.. అక్కడ ఓ స్తంభానికి కారు ఢీకొని ఆగి పోయింది. ఎక్సైజ్ పోలీసులు అక్కడికి చేరుకొని కారులో ఉన్న నిర్మల్ కు చెందిన ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని రూరల్ పోలీసులకు అప్పగించారు. నిందితుల్లో నిర్మల్ జిల్లా వైఎస్సార్ కాలనీలో ఉండే సయ్యద్ సోహిల్ తో పాటు మరో బాలుడు ఉన్నట్లు ఈఎస్ తెలిపారు. కారులో సుమారు ఐదు కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గాయాలైన కానిస్టే బులు చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఆమె పరిస్థితి విష మంగా ఉన్నదని, శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నారని ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు.

# రథసప్తమి బందోబస్తులో ఎటువంటి లోపాలు ఉండకూడదు

### శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

### డీఎస్పీ వివేకానందకు సూచనలిచ్చిన జిల్లా ఎస్పీ

శ్రీకాకుళం, (ఇది కద నిజం)జనవరి 24: అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న రథసప్తమి మహోత్సవాల సందర్భంగా చేపట్టిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి తుది స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును పక్కాగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.

డీఎస్పీ వివేకానందతో కలిసి జిల్లా ఎస్పీ ఆలయ పరిసర ప్రాంతాలు, దర్శన మార్గాలు, క్యూ లైన్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, ప్రసాదం కౌంటర్లు, పాదరక్షలు ఉంచే ప్రాంతాలు, విఐపి దర్శన మార్గాలు, కంట్రోల్ రూమ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు సజావుగా ఉండేలా చూడాలని, క్యూ లైన్ల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణ పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.



భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేలా పోలీసు బృందాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, సీసీ కెమెరాల ద్వారా అన్ని ప్రాంతాలపై నిఘా ఉంచాలని సూచించారు.

భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి అవసరమైన మార్గనిర్దేశం అందించాలని, పోలీసు సిబ్బంది సమన్వయంతో, సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

రథసప్తమి వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా జరిగేలా ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఆదర్శ వివాహం




యాదాద్రి భువనగిరి జిల్లా,ఇది కద నిజం : చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఆదర్శ వివాహం చేసుకున్నారు. ఎలాంటి ఆడంబరం లేకుండా సరళంగా రిజిస్టర్ వివాహం జరుపుకుని వారు సమాజానికి ఆదర్శంగా నిలిచారు.

చౌటుప్పల్ మండలం లింగారెడ్డిగూడెంకి చెందిన యువ ఐపీఎస్ అధికారి శేషాద్రిని రెడ్డి, కడప జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ రెడ్డి వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ డీసీపీగా సేవలందిస్తున్న శేషాద్రిని రెడ్డి, ఐఏఎస్ శిక్షణలో ఉన్న శ్రీకాంత్ రెడ్డి పరస్పరం వివాహం చేసుకున్నారు.

ఈ వివాహ కార్యక్రమానికి పలువురు ఉన్నతాధికారులు హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు.

# మహిళ కళ్ల ముందే భర్త, కుమారుడు మృతి



మహబూబాబాద్ రూరల్,ఇది కద నిజం : తండ్రి నాలుగేళ్ల కుమారుడిని సరదాగా భుజాలపై ఎత్తుకొని వెళు _న్నాడు. ఇంతలో ఆ చిన్నారి సమీపంలోని విద్యుత్తు తీగలు పట్టుకున్నాడు. దాంతో ఇద్దరూ పక్కనున్న వ్యవసాయ బావిలో పడి దుర్మరణం పాలైన విషాద ఘటన మహబూబాబాద్ మండలం బలరాంతండాలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బలరాంతండాకు చెందిన కేలోత్ మదన్ (32) భార్య అనిత, చిన్న కుమారుడు లక్షిత్ (4)తో కలిసి శనివారం వారి వ్యవసాయ పొలానికి వెళ్లారు. మదన్ ట్రాక్టర్‌తో దుక్కి దున్నిన తరువాత కుమారుడితో కలిసి భోజనం చేశారు. తరువాత బాలుడిని భార్యకు అప్పగించేందుకు తన భుజాలపై ఎత్తుకొని తీసుకెళ్తుండగా బాలుడు వ్యవసాయ మోటార్ విద్యుత్తు తీగను పట్టుకున్నాడు. ఒక్కసారిగా ఇద్దరూ విద్యుదాఘాతానికి గురై పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడ్డారు. భార్య అనిత వారిని చూసి కేకలు వేసింది. సమీపంలోని రైతులు వచ్చేసరికే ఇద్దరూ బావిలో మునిగిపోయారు. స్థానికులు మదన్ మృతదేహాన్ని వెలికితీశారు. బాలుడి మృతదేహం కోసం స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది గాలించి వెలికితీశారు. కళ్ల ముందే భర్త, కుమారుడు మృతి చెందడంతో అనిత రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి.

# శుభ్రమైన నీరు, మంచి ఆహారంతో పాటు పరిశుభ్రమైన పరిసరాలు అవసరం




శుభ్రమైన తాగునీరు, మంచి ఆహారంతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం కొత్తపేట భవానీ కాలనీలో జరిగిన స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వీధుల్లో స్వయంగా చెత్త ఊడ్చి శుభ్రం చేశారు.అనంతరం స్వచ్ఛత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు. అందరిచేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఇల్లు శుభ్రంగా ఉంచుకుంటే సరిపోదని పరిసరాలు సైతం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాగరికత ఎంత పెరిగిందో నాగరికతకు సవాలు విసిరే విధంగా అనారోగ్యాలు సైతం అంతే పెరిగాయని, వ్యాధుల నుంచి రక్షణ కోసం పరిశుభ్రత అత్యంత ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ చెత్త పెరిగిపోయిందని, ప్లాస్టిక్ పర్యావరణానికి ఒక పెనుభూతమని వ్యాఖ్యానించారు. డ్రెయిన్లలో, రోడ్ల మీద చెత్త వేయవద్దన్నారు. కొత్తపేట పంచాయతీని పారిశుధ్యంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.డ్రైన్లలో చెత్త తీయడానికి జెసిబి ఒకటి కొనడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో డంపింగ్ యార్డ్ సైతం పూర్తి చేస్తామన్నారు. డంపింగ్ యార్డ్ పూర్తయితే చెత్త అంతా ఒకచోట వేసే అవకాశం ఉందన్నారు. బహిరంగ మలవిసర్జన తగ్గిందన్నారు. ఇంకా ఎక్కడైనా ఉంటే నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దోమల మీద దండయాత్ర అంటే ప్రతిపక్షాలు హేళనగా మాట్లాడేవారని అయితే దోమల నివారణ ద్వారా ఎన్నో వ్యాధులు నియంత్రించవచ్చని ఇప్పుడు అందరికీ తెలిసిందన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించాలి అనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీసైక్లింగ్ తో ఇది సాధ్యమవుతుందన్నారు. తడి చెత్త నుంచి మరీ ముఖ్యంగా ఇంటిలో కూరగాయల వ్యర్థాలు, పేడ మొదలైన వాటితో సేంద్రీయ ఎరువులు తయారీ చేయవచ్చన్నారు.బయోగ్యాస్ కూడా తయారు చేయవచ్చన్నారు. బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు సైతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. చెత్త నించి గ్యాస్, విద్యుత్ వంటి బయోమాస్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చన్నారు. పారిశుద్యాన్ని కాపాడడానికి,ప్లాస్టిక్ నియంత్రణకు అందరూ కృషి చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా అంత సమయం కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు,కంఠంశెట్టి శ్రీనివాస్,మిద్దె ఆదినారాయణ, తమ్మన సాయిప్రసాద్, గనిశెట్టి వీరేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.